నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి..
www.suryaa.com


EVENING EDITION
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
ఆదివారం
03-08-2025
పేజీలు: 02



# హ్యాపీ ఫ్రెండ్‌షిప్ డే

భారతదేశంలో ఆగస్టు నెల మొదటి ఆదివారం నాడు స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇండియాలో ఫ్రెండ్‌షిఫ్ డేను ఆగస్టు నెల మొదటి ఆదివారం నాడు సెలబ్రేట్ చేస్తారు. అంటే భారత్‌లో ఈ సంవత్సరం (2025) ఆగస్టు 3న ఈ వేడుకలు జరుపుకుంటారు. ఫ్రెండ్‌షిప్ డే ఆలోచన తొలిసారిగా 1950లలో అమెరికాలో హాల్‌మార్క్ కార్డ్స్ వ్యవస్థాపకురాలు జాయిస్ హాల్ అనే వ్యక్తి ద్వారా పుట్టింది. అయితే ప్రత్యేకంగా ఏ రోజు జరుపుకోవాలనే విషయం అప్పటికి పేర్కొనలేదు, కానీ ఆ ఆలోచన దాదాపు అన్ని దేశాలకు చేరింది. ఆగస్టు నెలలో వచ్చే మొదటి ఆదివారం రోజున భారతదేశంలో ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు జరుపుకోవడం ఆచారంగా మారింది.






## ఆరో శతకంతో జైస్వాల్

భారత ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (100 నాటౌట్ ) శతకంతో రెచ్చిపోయాడు. ఓవల్ మైదానంలో బౌండరీలతో ఊచకోత కోసిన ఈ యంగ్‌స్టర్ లంచ్ తర్వాత.. మూడంకెల స్కోర్ అందుకున్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో అతడికిది ఆరో సెంచరీ కాగా అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీలో రెండోది. అట్కిన్సన్ ఓవర్లో డబుల్, ఆపై సింగిల్ తీసి సెంచరీ సాధించాడీ హిట్టర్. కేవలం 127 బంతుల్లోనే 11 ఫోర్లు, 2 సిక్సర్లతో వంద కొట్టేశాడు. అనంతరం గ్లాలోకి పంచ్‌లు విసురుతూ.. డ్రెస్సింగ్ రూమ్‌వైపు నేను ఉన్నాను అనే సంకేతం చూపిస్తూ సంబురాలు చేసుకున్నాడీ ఓపెనర్. మూడో రోజు యశస్వీ(104 నాటౌట్), ఆకాశ్ దీప్(66)ల జోరుతో భారీ స్కోర్ దిశగా సాగుతోంది టీమిండియా. మూడో వికెట్‌కు 107 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని ఓవర్టన్ విడదీసి ఇంగ్లండ్‌కు ఊరటనిచ్చాడు. ఆ తర్వాత శుభ్‌మన్ గిల్ (11) సౌకర్యంగానే కనిపించాడు. కానీ, భోజన విరామం తర్వాత తొలి ఓవర్లోనే గిల్‌ను అట్కిన్సన్ ఎల్బీగా ఔట్ చేసి టీమిండియాకు షాకిచ్చాడు. దాంతో189 వద్ద నాలుగో వికెట్ పడింది. క్రీజులోకి వచ్చిన కరుణ్ నాయర్(12 నాటౌట్) డిఫెన్స్‌తో అదరగొడుతున్నాడు. యశస్వీకి తోడుగా అతడు 34 రన్స్ జోడించాడు. ప్రస్తుతం 224 రన్స్ కొట్టిన గిల్ సేన ఆధిక్యాన్ని రెండొందలకు పెంచుకుంది.

# నితిన్ గడ్కరీ కీలక ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌లో 5వేల 233 కోట్ల విలువైన జాతీయ రహదారులకు మంగళగిరి వేదికగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా..ఏపీకి కీలక హామీలు ఇచ్చారు నితిన్ గడ్కరీ. హైదరాబాద్-విజయవాడకు రెండు గంటల్లో వెళ్లేలా గ్రీన్ ఫీల్డ్ హైవే డీపీఆర్‌కి గడ్కరీ ఆదేశించారు. మరోవైపు.. వచ్చే రెండేళ్లలో ఏపీ రోడ్లు అమెరికా రోడ్లలా మెరిసిపోతాయన్నారు. హైదరాబాద్-విజయవాడ రహదారి నిర్మాణం పూర్తయితే విజయవాడ నుంచి హైదరాబాద్‌కు రెండు గంటల్లోనే చేరుకోవచ్చని గడ్కరీ తెలిపారు. హైదరాబాద్-విజయవాడ మధ్య ఇప్పుడున్న రహదారిని ఆరు లేన్లకు విస్తరించే పనులు మొదలయ్యాయని.. దీంతో ప్రస్తుతం ఉన్న ప్రయాణ సమయం ఐదు గంటల నుంచి రెండున్నర గంటలకు తగ్గుతుందంటూ పేర్కొన్నారు. చంద్రబాబు విజన్‌తో ఏపీ ఎంతగానో అభివృద్ధి చెందుతుందని.. ఆయనెప్పుడూ ఫ్యూచర్ గురించే ఆలోచిస్తారన్నారు నితిన్



గడ్కరీ..ఈ సందర్భంగా ఏపీలో చేపట్టబోయే భారీ ప్రాజెక్టులను నితిన్ గడ్కరీ ప్రకటించారు. రూ.6,700 కోట్లతో హైదరాబాద్- విజయవాడ రోడ్డు 6 లైన్లు, విజయవాడ నుంచి మచిలీపట్నం దాకా ఆరు లైన్ల రోడ్డు - రూ.2600 కోట్లు, రూ. రెండు వేల కోట్లతో వినుకొండ నుంచి గుంటూరు రోడ్డు విస్తరణ, గుంటూరు నారాకోడూరు రహదారి నాలుగు లేన్లుగా విస్తరణ, ఆకివీడు నుంచి దిగమర్రుకి కొత్త రహదారి, పెడన నుంచి లక్ష్మీపురం రహదారికి భారీగా నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు.ఇక.. దేశంలోని ప్రధాన హైవేలన్నీ కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ ఆధ్వర్యంలోనే ఏర్పాటు అయ్యాయన్నారు ఏపీ సీఎం చంద్రబాబు. ఆయన వల్లే దేశంలోని రోడ్లు బాగున్నాయని కొనియాడారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతోనే ఆనాడు కూటమి ఏర్పాటుకు కృషి చేశామన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్. కూటమిని ఏకం చేసిన తన ప్రయత్నం ఫలితాన్నిస్తుందని చెప్పారు.మొత్తంగా.. దేశ ప్రగతిలో నీరు, విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ ప్రముఖ పాత్ర పోషిస్తాయని నితిన్ గడ్కరీ చెప్పకు రాగా.. ఆయన వల్లే దేశంలోని రోడ్లు మెరిసి పోతున్నాయని చంద్రబాబు ప్రశంసించారు. అటు.. ఏపీలో ఇంకో 15 ఏళ్లు కూటమి ఐక్యత కొనసాగాలని ఆకాంక్షించారు పవన్‌కళ్యాణ్.

## మేఘా శెట్టి హాట్ లుక్స్


జోధ్-జోథీలీ సీరియల్ ద్వారా పాపులారిటీ సంపాదించుకున్న నటి "మేఘా శెట్టి" ఈ పేరు ఇక్కడ వినిపించడం తక్కువే కానీ కన్నడలో మాత్రం ఈ ముద్దుగుమ్మ హవా మాములుగా లేదు.. అందం తో , కొత్త కొత్త ఫోటోషూట్స్ తో కుర్రకారును హోరెత్తిస్తుంది. తాజాగా షేర్ చేసిన ఫొటోస్ చుస్తే మీరు ఈ అందగత్తేకుపడిపోతారు. "మేఘా శెట్టి" ఈ పేరు ఇక్కడ వినిపించడం తక్కువే కానీ కన్నడలో మాత్రం ఈ ముద్దుగుమ్మ హవా మాములుగా లేదు.. ఫ్యాన్ బేస్ కూడా నెక్ట్ లెవల్.. జోధ్-జోథీలీ సీరియల్ ద్వారా పాపులారిటీ సంపాదించుకున్న నటి సోషల్ మీడియాలో తనదైన అందం తో , కొత్త కొత్త ఫోటోషూట్స్ తో కుర్రకారును హోరెత్తిస్తుంది. తాజాగా షేర్ చేసిన ఫొటోస్ చుస్తే మీరు ఈ అందగత్తేకుపడి పోతారు."మేఘా శెట్టి" ఈ పేరు ఇక్కడ వినిపించడం తక్కువే కానీ కన్నడలో మాత్రం ఈ ముద్దుగుమ్మ హవా మాములుగా లేదు.. ఫ్యాన్ బేస్ కూడా నెక్ట్ లెవల్.. జోధ్-జోథీలీ సీరియల్ ద్వారా పాపులారిటీ సంపాదించుకున్న నటి సోషల్ మీడియాలో తనదైన అందం తో , కొత్త కొత్త ఫోటోషూట్స్ తో కుర్రకారును హోరెత్తిస్తుంది.






## 8 రోజుల్లో రూ.60 కోట్లు

కన్నడ టాప్ బ్యానర్ హోంబలే ఫిల్మ్స్ నుంచి వచ్చిన యానిమేటెడ్ సినిమా 'మహావతార్ నరసింహ' ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తుంది. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటి రెండు రోజులు అసలు బజ్ లేకుండా నడిచింది. అయితే ఆ తర్వాత ఈ చిత్రం విపరీతంగా పుంజుకుంది. ముఖ్యంగా కన్నడతో పాటు తెలుగులో ఈ సినిమాకి మంచి కలెక్షన్లు వస్తున్నాయి. తాజాగా ఈ చిత్రం 8 రోజుల్లోనే రూ.60 కోట్లు వసూళ్లను రాబట్టినట్లు చిత్రబృందం వెల్లడించింది. దీంతో ఇండియాన్ యానిమేటేడ్ చిత్రాలలో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ సిని మాకు అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించడు.



## లింగ నిర్ధారణ పరీక్షకు బలైన గర్భిణీ

లింగ నిర్ధారణ పరీక్షల కారణంగా ఓ గర్భిణీ బలైంది. స్కానింగ్‌లో ఆడబిడ్డ అని తెలియడంతో అబార్షన్ చేయించగా.. అది వికటించి ప్రాణాలు కోల్పోయింది. కర్నూలులో జరిగిన ఈఘటన జిల్లావ్యాప్తంగా కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే.. కర్నూలు జిల్లా బీరవోలుకు చెందిన ఓ మహిళకు స్థానిక రక్ష హాస్పిటల్‌లో లింగ నిర్ధారణ పరీక్షలు చేయించారు. స్కానింగ్‌లో ఆడబిడ్డ అని తెలియడంతో అబార్షన్ చేయించుకోవాలని కుటుంబసభ్యులు ఒత్తిడి తీసుకొచ్చారు. ఈ క్రమంలో అబార్షన్ కోసం నందికొట్కూర్‌లోని ఓ ఆర్ఎంపీ డాక్టర్‌ను సంప్రదించారు. అయితే అబార్షన్ వికటించడంతో తీవ్ర రక్తస్రావమైన గర్భిణీ ప్రాణాలు కోల్పోయింది. దీంతో అబార్షన్ చేసిన ఆర్ఎంపీ డాక్టర్, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన రక్ష హాస్పిటల్ నిర్వాహకులు పరారయ్యారు. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు జిల్లాలో యథేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

## అదరగొట్టిన 'కూలీ' ట్రైలర్

సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న 'కూలీ'కి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో కింగ్ నాగార్జున పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్‌ఖాన్ మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. ఇక ఎంతగానో ఎదురుచూస్తున్న కూలీ ట్రైలర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. "ఒకడు పుట్టగానే వాడు ఎవడి చేతిలో చావాలో తలమీద రాసిపెట్టి ఉంటుంది"అనే నాగార్జున పవర్ ఫుల్ డైలాగ్ తో మొదలైన ట్రైలర్ పవర్ ప్యాక్డ్ మూమెంట్స్‌తో గూస్ బంప్స్ తెప్పించింది. 'అడుగు పెడితే విజలు మోగులే' అనే పవర్ ఫుల్ బీజీఎంతో దేవా పాత్రలో రజనీకాంత్ ఎంట్రీ అదిరిపోయింది. ట్రైలర్ చాలా పవర్ ప్యాక్డ్‌గా వుంది. మొత్తానికి ఈ ట్రైలర్ సినిమాపై అంచనాలని డబుల్ చేసింది. డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూలీ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదలచేయనుంది.



## 18న డిగ్రీ అడ్మిషన్లకు నోటిఫికేషన్


డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు ఉన్నత విద్యామండలి తాత్కాలిక షెడ్యూలు రూపొందించింది. ఈ నెల 18న నోటిఫికేషన్ జారీచేయాలని భావిస్తోంది. ఈలోగా ఈనెల 4 వరకు కాలేజీలు కోర్సులను సింగిల్ మేజర్‌లోకి మార్చుకునేందుకు గడువు పొడిగించింది. 7న సింగిల్ మేజర్‌పై నిబంధనలు జారీ చేయనుంది. 9 నుంచి 16 వరకు కాలేజీలకు యూనివర్సిటీలు అఫిలియేషన్లు మంజూరుచేస్తాయి. 18 నంచి 20వరకు విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. 21 నుంచి 24 వరకు వెబ్ ఆప్షన్ల ఎంపికకు గడువు ఇస్తారు. 27న సీట్లు కేటాయించి, 28 నుంచే తరగతుల ప్రారంభించేందుకు అనుమతిస్తారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com EVENING EDITION 4PM

# వారికి రేషన్ కార్డులు రద్దు!

రేషన్ కార్డుల జాబితా నుంచి అనర్హుల ఏరివేతకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పాత, కొత్త రేషన్ కార్డులకు ఇది ఇబ్బందిగా మారింది. ఆదాయపు పన్ను చెల్లిస్తూ రేషన్ పొందుతుంటే రేషన్ కార్డు తొలగించడం ఖాయమని తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన మార్గదర్శకాలే అందుకు నిదర్శనం. ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన (పీఎంజీకేఏవై) పథకం కింద లబ్ధిపొందుతున్న వారిలో అనర్హులను తొలగించడానికి కేంద్రం కసరత్తు ప్రారంభించింది. ఆదాయ పన్ను శాఖ కేంద్ర ఆహార శాఖకు సహకారం అందించనుండగా లబ్ధిదారుల వ్యవహారం మంత్రిత్వశాఖలోని ఫుడ్ అండ్ డిస్ట్రిబుషన్ (డీఎఫ్పీడీ) విభాగానికి ఆదాయం పన్ను శాఖ సమకూర్చనున్నట్లు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలే స్పష్టం చేస్తున్నాయి. ఈ క్రమంలో లబ్దిదారుల ఆధార్ నంబర్ లేదా పాన్ వివరాలను ఆదాయ పన్ను శాఖకు డీఎఫ్పీడీ ఇవ్వనుండగా దీని ఆధారంగా లబ్ధిదారుని ఆర్థిక స్థితిగతులను ఆదాయపన్ను శాఖ నిర్ధారించి తిరిగి వివరాలను ఆహార శాఖకు అందించనుందని అధికారులు చెబుతున్నారు. దానికి అనుసంధానంగా పాన్ కార్డు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ క్రమంలో సదరు నిబంధనల పరిధిలోకి వేల కుటుంబాలు వచ్చే అవకాశం ఉంది. దీంతో తెల్లరేషన్ కార్డు నుంచి ఆదాయపు పన్ను చెల్లిస్తూ గృహ, వాహన ఇతర అవసరాల కోసం రుణాలు తీసుకున్న కుటుంబాలు వేలల్లో ఉన్నాయి. వారందరికీ ఈ నిబంధన పూర్తిస్థాయిలో అమలయితే మాత్రం తెల్ల రేషన్ కార్డులు కోల్పోతారు. దీంతో ఉచిత రేషన్ కార్డు రద్దవడంతోపాటు ఆరోగ్యశ్రీ ఇతర సంక్షేమ పథకాలకు దూరమవుతారు. కేంద్ర ఆదేశాలపై తెల్ల రేషన్ కార్డుదారుల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రేషన్ కార్డు అనుభవిస్తున్న వారిలో సంపనులెవ్వరూ లేరని, రుణం కోసం ఆదాయ పన్ను చెల్లించినట్లుగా చూపి రుణాలు తీసుకుంటున్నామని చెబుతున్నారు.





## జమ్ముకశ్మీర్‌లో లోయలో పడిన కారు

జమ్ముకశ్మీర్‌లోని కథువా జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. లఖన్‌పూర్-బసంత్‌పూర్ మార్గంలో అదుపుతప్పిన కారు లోయలోకి పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారికి చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం కోసం పంపించారు.

## డింపుల్ హయాతి హాట్ లుక్స్

చార్మింగ్ స్టార్ శర్వా తన మేడిన్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ #Sharwa38ని ప్రారంభించడానికి సిద్ధంగా వున్నారు. ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నారు. ఈ కొలాబరేషన్ శర్వా, దర్శకుడు సంపత్ నంది ఇద్దరికీ ఒక ముఖ్యమైన మైల్ స్టోన్ ని చూస్తోంది. ఈ గ్రిప్పింగ్, హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాను శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తారు. ఈ చిత్రం హైబడ్జెట్, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడుతుంది. ప్రీ-ప్రొడక్షన్ విషయంలో కూడా టీం చాలా జాగ్రత్తలు తీసుకుంది. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ ని హీరోయిన్ గా అనౌన్స్ చేసిన తర్వాత, మేకర్స్ ఇప్పుడు క్రూషియాల్ పాత్ర కోసం డింపుల్ హయాతిని ఎంపిక చేశారు, ఇది ప్రాజెక్ట్ కు మరింత స్టార్ పవర్ ని యాడ్ చేసింది.



## పర్యావరణ హిత నగర నిర్మాణమే హైడ్రా లక్ష్యం


కూలగొట్టుడు కాదు.. పర్యావరణ హితమైన, అందరికీ నివాస యోగ్యమైన నగర నిర్మాణమే హైడ్రా లక్ష్యమని కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు స్పష్టం చేశారు. హైడ్రా అంటే భయం కాదని.. నగర ప్రజలందరికీ ఓ అభయం అని అన్నారు. చెరువులు, నాలాలు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కబ్జా చేసిన వారు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని నగర ప్రజలకు సూచించారు. 5 ఎకరాల భూమిని కబ్జా చేసి అందులో పని వాళ్లకోసం ఒక షెడ్డు వేసి .. దానిని తొలగించినప్పుడు వారిని ముందుంచి గేమ్ ఆడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న విషయాన్ని అందరూ గ్రహించాలని కోరారు. `హైడ్రా బస్తీతో దోస్తీ` కార్యక్రమంలో భాగంగా శనివారం టోలీచౌక్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి కార్యక్రమంలో వివిధ బస్తీల నుంచి వచ్చిన ప్రజలను ఉద్దేశించి కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు ప్రసంగించారు. హైడ్రా ఎప్పుడూ పేదలు, సామాన్యుల పక్షమే అని తాము చేస్తున్న కార్యక్రమాలను పరిశీలిస్తే అర్థమౌతుందన్నారు. హైడ్రాను బూచిగా చూపించి వారి కబ్జాలను, ఆక్రమణలను కాపాడుకోడానికి బడాబాబులు



చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. పేదలు ఎక్కడైనా ఇల్లు నిర్మించుకుని ఉంటే వాటిని తొలగించమని.. ఒక వేళ తప్పని సరైతే వారికి ప్రత్యామ్నాయంగా ఎక్కడైనా నివాసాన్ని చూపించి మాత్రమే హైడ్రా ముందుకెళ్తుతందని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానం కూడా ఇదేనని తెలిపారు. మూసీ నది సుందరీకరణతో హైడ్రాకు సంబంధం లేదు.. నదీప్రవాహానికి అడ్డంగా మారిన కబ్జాలను తొలగించాం. ఇలా 10 ఎకరాల మేర కబ్జా చేసి నెలకు రూ. కోటి ఆదాయం పొందుతున్నవారి భరతం పట్టామన్నారు.

## మహిళతో సర్పంచ్ శృంగారం.. రెడ్ హ్యాండెడ్ పట్టుకున్న భర్త

లాడ్జిలో మహిళతో ఓ సర్పంచ్ కామకేళి నడిపిస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా భర్త పట్టుకున్న సంఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం ప్రాంతం భోగాపురంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... భోగాపురం మండలంలోని ఓ గ్రామానికి చెందిన సర్పంచ్ వైఎస్ఆర్ సిపి లో కీలక నేతగా పనిచేశాడు. ఎన్నికల ముందు వైసిపి నుంచి జనసేనలో చేరాడు. డెంకాడ మండలానికి చెందిన ఓ వ్యక్తిని భోగాపురం మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతితో 16 ఏళ్ల కింద వివాహం జరిగింది. సర్పంచ్ తో సదరు యువతి వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ విషయం భర్తకు తెలియడంతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవాలని నిర్ణయం తీసుకున్నాడు. ఓ లాడ్జిలో సదరు మహిళతో సర్పంచ్ శృంగారం చేస్తుండగా భర్త రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నాడు. భర్త బంధువులు సర్పంచ్ పై దాడి చేశారు. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరు ఎవరితోనైనా తిరుగొచ్చని చట్టంలో ఉందని, కేసు పెట్టలేమని పోలీసులు పంపించారు. ఇద్దరికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించామని పోలీసులు వెల్లడించారు.



## గుడ్ న్యూస్.. త్వరలోనే పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్లు!

పంచాయతీ కార్యదర్శులకు శుభవార్త. త్వరలో వారికిప్రమోషన్లు కల్పించనున్నట్లు సమాచారం. ఈ మేరకు ఏపీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి మెమో విడుదలైనట్లు తెలిసింది. అలాగే సీనియారిటీ జాబితాల తయారీ, ప్రమోషన్ల ద్వారా ఖాళీల భర్తీ చేపట్లనున్నట్లు సమాచారం. అన్ని జిల్లాల కలెక్టర్లు గ్రేడ్-6 నుంచి గ్రేడ్-3 వరకూ పంచాయతీ కార్యదర్శుల సీనియారిటీ జాబితాలు సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.



## ఒక్కో రైతుకు రూ.40 వేలు ఇవ్వాలి: జగన్

వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ సంచలన ట్వీట్ చేశారు. ఎక్స్ వేదికగా.. 'కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కాకుండా.. ఏటా రూ.20 వేలు ఇస్తానన్న హామీని సీఎం చంద్రబాబు మంటగలిపారు. ఈ రెండు సంవత్సరాలకు కలిపి ఒక్కో రైతుకు రూ.40 వేల చొప్పన ఇవ్వాల్సి ఉంటే.. ఇప్పటికి ఇచ్చింది కేవలం రూ.5 వేలు. అది కూడా ఎంత మందికి చేరిందో తెలియదు. ఏడాదికి ఒక్కో రైతుకు రూ.40 వేలు ఇవ్వాలి. ఖరీఫ్ సీజన్ మొదలై 2 నెలలైనా ప్రభుత్వం పెట్టుబడి సాయం చేయలేదు.' అని అన్నారు.

## మూడో రోజుకు చేరిన ఆపరేషన్ అఖల్.. ఆరుగురు ఉగ్రవాదులు హతం

జమ్ముకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో ఉగ్రవాదుల అంతుచూసేందుకునే భద్రతా దళాలు చేపట్టిన ఆపరేషన్ అఖల్ మూడో రోజుకు చేరింది. ఈ ఆపరేషన్‌లో ఇప్పటివరకు ఆరుగురు ముష్కరులు హతమయ్యారు. ఓ జవాన్ గాయపడ్డారు. ఆపరేషన్ అఖల్ శుక్రవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. కుల్గాం జిల్లాలోని అఖల్ అటవీ ప్రాంతంలో టెర్రరిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు, స్థానిక పోలీసులు ఆగస్టు 1న గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ఉగ్రవాదులు, భద్రతా దళాలకు మధ్య శనివారం రోజంతా కాల్పులు కొనసాగాయాయి. ఈ సందర్భంగా ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. మరోవైపు ముష్కరుల కాల్పుల్లో సీఆర్‌పీఎఫ్ జవాన్ గాయపడ్డారు. మృతులు ఉగ్రవాదులు నిషేధిత లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌కు చెందినవారని అధికారులు తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి టీఆర్ఎఫ్ బాధ్యత వహించిన విషయం



తెలిసిందే. ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మరణించారు.